షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 121 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 15 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 121 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 15 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

1 St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers

## గుండె ధైర్యమే కవచం
# గర్జించిన పవన్





- ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం
- ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం.
- ఎన్నికల్లో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం
- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం
- దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం

- జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ
- పిఠాపురం మండలం చిత్రాడ వద్ద జయకేతనం సభ
- హాజరైన నాదెండ్ల మనోహర్, నాగబాబు, బాలినేని

**పిఠాపురం**

పిఠాపురంలోని చిత్రాడలో నిర్వహించిన జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చుమిల్లై.. అచ్చుమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి - మిగతా3లో

## అలాంటివి అస్సలు
# సహించను



- చంద్రబాబు స్వీట్ వార్నింగ్
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది
- జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలి
- అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి
- గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు

**అమరావతి**

తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ఇవాళ (సోమవారం) ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌లో యాక్టివ్‌గా విదేశీ ఉగ్రవాదులు

- 60 మంది విదేశీ ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నట్లు ఓ నివేదిక
- కశ్మీర్‌లో జరుగుతున్న చొరబాటుదారుల హింసలో 17 మంది స్థానిక ఉగ్రవాదులు
- లష్కరే తోయిబాతో పాటు జేష్ ఏ మొహమ్మద్, హిజ్‌బుల్ ముజాయిద్దీన్ తీవ్రవాదులు కూడా ఉన్నారు.

# భారీ స్థాయిలో అమరావతి ఓఆర్ఆర్

- ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి
- భారీ ఎత్తున ఓఆర్ఆర్ నిర్మాణం
- 5 జిల్లాల్లో 121 గ్రామాల మీదుగా అమరావతి ఓఆర్ఆర్
- హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు



**అమరావతి**

ఏపీ ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు సంకల్పించింది. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనకు అనుగుణంగా భారీ స్థాయిలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతి ఓఆర్ఆర్ మొత్తం 189.9 కిలోమీటర్ల పొడవు ఉండనుంది. తెలంగాణలోని హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఇది ఎక్కువ పొడవు అని తెలిసిందే. అమరావతి ఓఆర్ఆర్ భూ సేకరణకు అధికారులను నియమించి, మరోవైపు ఎన్ హెచ్ ఏఐ ప్రతిపాదిత ఎలైన్ మెంట్లో - మిగతా3లో

# కేంద్రం 2150 కోట్లు ఇవ్వడం లేదు



- తమిళనాడు బడ్జెట్‌లో మంత్రి ఆరోపణ
- హిందీ భాష అమలు వివాదం నేపథ్యంలో.. కేంద్రం మోసానికి పాల్పడినట్లు విమర్శ
- సమగ్ర శిక్షా స్కీమ్ కింద అందాల్సిన 2150 కోట్ల నిధుల్ని కేంద్రం రిలీజ్ చేయడంలేదు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రభావం పడకుండా ఉండేందుకు.. ఉద్యోగుల జీతాల కోసం నిధుల్ని ఉంచినట్లు తెలిపారు.

# ‘సకల శాఖ మంత్రి నారా లోకేష్’

- చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా
- పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారు
- "ప్రభుత్వ పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?
- కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం




**తాడేపల్లి**

రాష్ట్రంలో విద్యా శాఖను భ్రష్టు పట్టిస్తున్నారని, లోకేష్ సకల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో చంద్రబాబు రాజకీయ జీవితంలో ప్రభుత్వ విద్యపై సాఫ్ట్ కార్నర్‌తో ఆలోచించారా? అంటూ ధ్వజమెత్తారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని.. పుస్తకాలపై వైఎస్ జగన్ బొమ్మలు ఉన్నాయని ఓర్వలేకపోయారంటూ దుయ్యబట్టారు. "ప్రభుత్వ - మిగతా3లో

# భారీ స్థాయిలో అమరావతి ఓఆర్ఆర్

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వం మార్పులు చేర్పులతో ఆమోదం తెలపనుంది. పల్నాడు, గుంటూరుతో పాటు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూ సేకరణకు జేసీలను అధికారులుగా నియమించారు.

ఐదు జిల్లాల్లోని 23 మండలాల్లో, 121 గ్రామాల మీదుగా ఈ ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. అమరావతి ఓఆర్ఆర్ ఏ జిల్లాల్లో ఏ గ్రామాల నుంచి వెళ్తుందని స్థానిక ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. ఆ జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలిలా ఉన్నాయి..

గుంటూరు జిల్లాలో అమరావతి ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...

- మంగళగిరి మండలంలో కాజ, చినకాకాని
- గుంటూరు తూర్పు మండలంలో గుంటూరు, బుడంపాడు, ఏటుకూరు,
- గుంటూరు పశ్చిమ మండలంలో పొత్తూరు, అంకిరెడ్డిపాలెం
- మేడికొండూరు మండలంలో సిరిపురం, వరగాని, వెలవర్తిపాడు, మేడికొండూరు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, మందపాడు, మంగళగిరిపాడు,
- తాడికొండ మండలంలో పాములపాడు, రావెల
- దుగ్గిరాల మండలంలో చిలువూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కంఠంరాజు కొండూరు,
- పెదకాకాని మండలంలో నంబూరు, అనుమర్లపూడి, దేవరాయబొట్లపాలెం,
- తెనాలి మండలంలో కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి
- కొల్లిపర మండలంలో వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట
- చేబ్రోలు మండలంలో గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు
- వట్టిచెరుకూరు మండలంలో కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల

**పల్నాడు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**



- పెదకూరపాడు మండలంలో ముస్సాపురం, పాటిబండ్ల, తాళ్లూరు, లింగంగుంట్ల, జలాల్పురం, కంభంపాడు, కాశిపాడు
- అమరావతి మండలంలోని ధరణికోట, లింగాపురం, దిడుగు, నెమలికల్లు

**ఎన్టీఆర్ జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, తిమ్మాపురం, గూడెం మాధవరం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, అల్లూరు, నరసింహారావు పాలెం
- కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, మున్నలూరు, మొగులూరు, పెరెకలపాడు, గొట్టుముక్కల, కునికినపాడు
- జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, కుంటముక్కల, గంగినేనిపాలెం, కోడూరు, నందిగామ,
- మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం

**కృష్ణా జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బుతుమిల్లిపాడు, బల్లిపర్రు
- బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం
- ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, తేలప్రోలు, వెలినూతల, ఆత్కూరు, పొట్టిపాడు, వెల్దిపాడు, తరిగొప్పుల, బొకినాల, మానికొండ, వేంపాడు
- కంకిపాడు మండలంలోని మారేడుమాక, కొణతనపాడు, దావులూరు, కోలవెన్ను, ప్రొద్దుటూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు
- తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, నార్త్ వల్లూరు, చినపులిపాక, బొడ్డపాడు, సౌత్ వల్లూరు

**ఏలూరు జిల్లాలో ఓఆర్ఆర్ వెళ్లే ప్రాంతాలు...**

- ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లె, గరికపాటివారి కండ్రిక, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, నరసింగపాలెం, కృష్ణవరం, సగ్గూరు, సురవరం, కల్లటూరు.

## గుండె ధైర్యమే కవచం

# గర్జించిన పవన్..

-మొదటిపేజీ తరువాయి

కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని.

**పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం ఇదే..**

ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే ఐ.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మేలేశారు, జబ్బలు జరిచారు, తొడలు కొట్టారు. మన ఆడపడుచులను అవమానించారు. ప్రజలను హింసించారు. ఇదేమి న్యాయం అని మన జనసైనికులు, వీర మహిళలు గొంతెత్తితే వారిపై కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం.

**జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడు: నాగబాబు**

జయకేతనం సభలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయని అన్నారు. జగన్ వంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నాడని, మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలని జగన్ కు నా సలహా అని పేర్కొన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో మొన్నటి ఎన్నికల్లో చూశామని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని నాగబాబు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నామని స్పష్టం చేశారు.

"పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల కోసం నిలబడే వ్యక్తి పవన్ కల్యాణ్. పవన్ లా గొప్ప వ్యక్తి మాదిరిగా తయారవ్వాలి... లేకుంటే ఆయన అనుచరుడిగానైనా ఉండాలి. మరో రెండు మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు, ఇవాళ జనసేన పార్టీ ఆవిర్భావ సభా ముఖంగా పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

దేవుడు అడిగితేనే వరాలు ఇస్తాడు... అడగకుండానే వరాలు ఇచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్. నేను జనసైనికుడ్ని అని



చెప్పుకునేందుకు గర్వపడుతున్నా. పిఠాపురంలో ఘనవిజయం సాధించే విషయం పవన్ కల్యాణ్ కు ముందే తెలుసు. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణం అని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ. పిఠాపురంలో విజయానికి పవన్, ప్రజలే కారణం" అని నాగబాబు పేర్కొన్నారు.

**జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే సమయం సరిపోదు: బాలినేని**

ప్రాణం ఉన్నంత వరకు పవన్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ధ్వజమెత్తారు. జగన్... నువ్వు మీ నాన్నను అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రివి అయ్యావు... మా నాయకుడు పవన్ కల్యాణ్ స్వశక్తితో ఎదిగారు అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న చిన్న వాళ్లనే అరెస్ట్ చేస్తున్నారని, స్కాములు చేసి కోట్లు సంపాదించిన వారిని అరెస్ట్ చేయలేదని బాలినేని విచారం వ్యక్తం చేశారు. తాను వైసీపీ నుంచి బయటికి వస్తానా, లేదా అని చాలామంది సందేహించారని వెల్లడించారు. తనను జనసేనలోకి తీసుకువచ్చింది నాగబాబు అని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు పవన్ కల్యాణ్ తోనే ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. పిఠాపురం సాక్షిగా తాను అన్నీ నిజాలే చెబుతానని అన్నారు. "నాడు నా మంత్రి పదవిని జగన్ తీసేశారు... అందుకు నేనేమీ బాధపడలేదు. నా ఆస్తులను, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ లాగేసుకున్నారు. చేసిన పాపాలు ఎక్కడికీ పోవు అని జగన్ తెలుసుకోవాలి. జగన్ నాకు చేసిన అన్యాయం గురించి చెప్పాలంటే ఈ సమయం సరిపోదు... మరోసారి చెబుతా" అని బాలినేని వివరించారు. ఇక, పవన్ కల్యాణ్ తో ఓ సినిమా నిర్మించాలని ఉందని బాలినేని తన మనసులో మాట వెల్లడించారు.

**పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల మనోహర్**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు.

జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. "జనసేన పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. అమరావతి రైతులు ఆందోళన చెందుతుంటే నిలబడింది ఎవరు? ఢిల్లీకి వెళ్లి ఆ రోజు మొట్టమొదటిసారిగా బీజేపీ నేతలతో సమావేశమై... మీరు ఆంధ్రప్రదేశ్ ను రక్షించాలి, రైతాంగాన్ని రక్షించాలి... రాజధాని కోసం ఉదారంగా భూములు ఇచ్చిన రైతులు, మహిళలపరిస్థితి పట్ల మీరు ఎందుకు స్పందించరు అని పవన్ కల్యాణ్ ఆ రోజునే వారిని అడిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ప్రకటించిన ఐదో రోజున పవన్ కల్యాణ్ పార్లమెంటుకు వెళ్లి అమిత్ షాతో చాలా గట్టిగా మాట్లాడి, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకవరణ చేయొద్దని స్పష్టం చేశారు.

మనం ఏ విధంగా ముందుకు వెళ్లామో ఆలోచించాలి... ఒక సీటు కోసమో, పదవి కోసమో కాదే. ఇవాళ రాష్ట్ర మంత్రివర్గంలో మీ తరపున మేం ఉన్నామంటే, అది మీకు సేవలు అందించడం కోసమే. మన జనసైనికుల్లో కూడా ఒక ఆలోచన రావాలి... మార్పు కోరారు మీరు... ఆ మార్పును నిలబెట్టుకోవాలి.

కూటమి ప్రభుత్వం అన్నాక కొన్ని ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి... కానీ మనకు బాధ్యత కూడా పెరిగింది. ఇతర పార్టీలకన్నా మన నాయకుడికి, మన నేతలకు, మన జనసైనికులకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వను అని ఆ రోజు ఆయన ఇప్పటం గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. దానికి అనుగుణంగా మనం కష్టపడి పనిచేశాం. దయచేసి పార్టీ శ్రేణులు చిన్న చిన్న విషయాలకు గొడవపడొద్దు. మన కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఇంత ఆర్థిక నష్టం ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి కష్ట సమయంలో మీరు తోడుగా ఉండాలి" అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

## అలాంటివి అస్సలు సహించను..

-మొదటిపేజీ తరువాయి

చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**గ్రూపు రాజకీయాలు వద్దు..**

జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని తాను చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**వివక్ష ఉండదు..**

సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలను దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన నేతల వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందజేయాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**నామినేటెడ్ పదవులపై చర్చ..**

'నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం చూపించాలి. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ పథకంపై ఫోకస్ పెట్టాలి..**

'సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## 'సకల శాఖ మంత్రి నారా లోకేష్'

-మొదటిపేజీ తరువాయి

పథకాలపై చంద్రబాబు బొమ్మలు లోకేశ్‌కు కానరాలేదా?. కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం ప్రోత్సాహకంలో విద్యాశాఖ మంత్రిగా లోకేష్ పాత్ర లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌ను క్వాలిటీతో అందించాం. కూటమి పాలనలో వర్సిటీ వైస్ ఛాన్సలర్లను భయపెట్టి రిజైన్ చేయించారు. ఇదేనా విద్యా వ్యవస్థను నడిపించే తీరు" అంటూ మేరుగ నాగార్జున ప్రశ్నించారు. "విద్యాశాఖ మంత్రిగా లోకేష్ విద్యా వ్యవస్థలో ఏమైనా మార్పులు తెచ్చారా?. మేము తెచ్చిన సంస్కరణలను తొలగించడం తప్ప ఇంకేమీ చేయలేదు. అంబేద్కర్ ఆశయాలను చంద్రబాబు ప్రభుత్వం నీరు గార్చింది. జగన్ తెచ్చిన మార్పులను చూసి ఇతర రాష్ట్రాలే మెచ్చుకున్నాయి. కానీ అసెంబ్లీలో చంద్రబాబు, లోకేష్ వెకిలి మాటలు మాట్లాడుతున్నారు. నాలుగుసార్లు సీఎం అయిన చంద్రబాబు ప్రభుత్వ స్కూళ్లను బాగు చేశారా?. ఇంగ్లీషు మీడియం, టెక్నాలజీ అభివృద్ధి, పిల్లలకు యూనిఫాం, షూస్ కూడా ఎందుకు ఇవ్వలేక పోయారు? ..పిల్లల పుస్తకాలు, రేషన్ సరుకులు, కుట్టు మిషన్లు, సైకిళ్లు, శ్మశానాలతో పాటు అప్పడాలు మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేశారు. యూనివర్సిటీలో క్వాలిటీ చదువులు చెప్పించాం. అలాంటి యూనివర్సిటీలోని 17 మంది వైస్ ఛైర్మన్లను బెదిరించి రాజీనామాలు చేయించారు. 9 నెలలపాటు వీసీలు లేకుండానే యూనివర్సిటీలను నడిపిన నీచ చరిత్ర ఈ ప్రభుత్వానిది. టీడీపీ నేతల పుట్టినరోజులు, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించిన నీచ చరిత్ర చంద్రబాబుది. చివరికి క్లాసు రూముల్లో పార్టీ సభ్యత్వాలను నమోదు చేసిన నీచ చరిత్ర టీడీపీది. మీ అవసరాలకు యూనివర్సిటీలను వాడుకున్నారేగానీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏ మంచి ఐనా చేశారా?. ఇప్పటికైనా జగన్ తెచ్చిన సంస్కరణలను అమలు చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువులు చెప్పించాలి" అని మేరుగు నాగార్జున డిమాండ్ చేశారు.

## బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 15.03.25 శనివారం



## విజయసాయిరెడ్డి రాజకీయ బ్రోకర్

### మీడియా సమావేశంలో వైసీపీ ఒంగోలు సమన్వయకర్త చుండూరి రవిబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

విజయసాయిరెడ్డి రాజకీయ బ్రోకర్ అని ఒంగోలు వైసీపీ సమన్వయకర్త చుండూరి రవిబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మీద మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఒంగోలులోని (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వైఎస్ఆర్ ను అడ్డం పెట్టుకుని సిఎం అయిన జగన్

- మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్వశక్తితో ఎదిగాడు
- ప్రాణం ఉన్నంత వరకు జనసేనలోనే
- వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు (నాతో సహా)
- అందరి పై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించాలి
- జగన్ చేసిన అన్యాయం చెప్పాలంటే సమయం సరిపోదు
- నా ఆస్తులు, నా వియ్యంకుడి ఆస్తులను జగన్ కాజేశారు
- జగన్ వల్ల నేను, నా కుటుంబ సభ్యులు ఎంతో బాధపడ్డాం
- నాతో సినిమా తీస్తానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారు
- జనసేన నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మార్చి 14)

స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అడ్డంపెట్టుకుని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం అయ్యారని మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన వ్యవస్థాపక దినోత్సవంలో జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసీపీలోని చిన్న చిన్న నేతలను మాత్రమే అరెస్టు చేస్తున్నారని, స్కాములు చేసిన వారిని వదిలేస్తున్నారని అన్నారు. తనతో సహా వైసీపీ మాజీ ఎమ్మెల్యేలందరి పైనా కూటమి ప్రభుత్వం విచారణ చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నా కుటుంబం, నా వియ్యంకుడి కుటుంబ ఆస్తులు కాజేశాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి తనకు ఎంతో అన్యాయం చేశారన్నారు. ఆయన గురించి చెప్పాల్సినవి చాలా ఉన్నాయని పేర్కొన్నారు. అవినీతి వైఎస్సార్సీపీ హయాంలో పెచ్చు మీరిందని, అవినీతి పరుల పార్టీగా వైఎస్సార్సీపీని వర్ణించారు. తన తండ్రి సంపాదించిన ఆస్తుల్లో రాజకీయాల కోసం సగం ఆస్తులు అమ్ముకున్నానని అన్నారు. పిఠాపురం అమ్మవారి సాక్షిగా చెబుతున్నా ఇది నిజం అన్నారు. ఆర్థికంగా తన కుటుంబం ఎంత నష్టపోయిందో మున్ముందు చెబుతానని చెప్పారు. పలు మార్లు జగన్ అకృత్యాలను చెబుతానంటూ ఎంతో మందికి జగన్ అన్యాయం చేశారని, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజును అకారణంగా అరెస్ట్ చేసి చావ కొట్టించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్యను అవమానించిన వల్లభనేని వంశీ మోహన్, మా నాయకుడు పవన్ కళ్యాణ్‌ను అవమానంగా మాట్లాడిన పోసాని కృష్ణమురళిని జైళ్లలో పరామర్శించి వారి తరపున న్యాయ పోరాటం చేస్తున్న జగన్ ఒక నాయకుడేనా అని ప్రశ్నించారు. నాయకుల కుటుంబాల గురించి వ్యక్తిగతంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని నిప్పులు చెరిగారు. జగన్ మనస్తత్వం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. ఒంగోలులో పవన్ కళ్యాణ్ ఎన్నికల సభల్లో మాట్లాడుతూ ఇక్కడ బాలినేని శ్రీనివాసరెడ్డి ఒక్కరే మంచి వారని, ఆ పార్టీలోని నాయకులంతా చెడ్డవారేనని అన్న రోజే తాను జనసేన పార్టీలో చేరి ఉండాల్సిందన్నారు. అలా చేయకపోవడం తన తప్పు అని అన్నారు. పవన్ కళ్యాణ్ వాస్తవాలు మాట్లాడతారని తాను ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశానన్నారు. ఏ నాడూ అవినీతిని దగ్గరికి రానివ్వలేదన్నారు. తన ఆస్తులు అమ్ముకుని రాజకీయాలు చేశానన్నారు. తన ఆస్తులతో పాటు తన వియ్యంకుడి ఆస్తులు కూడా జగన్ కాజేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జనసేన పార్టీలో చేరేందుకు పూర్తిస్థాయి సహకారం అందించింది నాగబాబు అన్నారు. ఆయన సహకారంతోనే తాను పార్టీలో చేరానన్నారు. మా నాయకుడు పవన్ కళ్యాన్ వద్ద ఒక్క మాట చెప్పాను. తనకు మీ నుంచి పదవులు కావాలని కోరుకోవడం లేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి, ఎన్టీఆర్ అంటే అభిమానం అన్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, తనకు ఎన్‌టీఆర్ అన్నా అభిమానం అన్నారు. వైఎస్సార్ రాజకీయ బిక్ష పెట్టారనే కృతజ్ఞతతోనే కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరానని చెప్పారు. నాలుగు సంవత్సరాలు మంత్రి పదవిని కూడా వదిలేశానని, ఆ కృతజ్ఞత కూడా జగన్ కు లేదన్నారు. జగన్ చేసిన పాపాలు ఎక్కడికీ పోవన్నారు. ప్రాణం ఉన్నంత వరకు జనసేనలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. మొత్తానికి బాలినేని వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. మరి వైసీపీ నేతలు బాలినేని వ్యాఖ్యలపై ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి.

## డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు పోవాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

మానవతావాది, ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు ప్రకాశం భవనం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయ కుమార్, ఒంగోలు నగర పాలక సంస్థ చైర్ పర్సన్ గంగాడ సుజాతలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ మానవతావాది ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కలెక్టరేట్ లో ఆవిష్కరించడం ఎంతో సంతోషదాయకమన్నారు. సొంతంగా, స్వచ్ఛంగా నిబద్ధతతో మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి తెలిపారు. రాజ్యాంగం ప్రకారం మన హక్కులకు స్ఫూర్తి కలిగించేలా కలెక్టరేట్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ రోజు ఎన్నో అవకాశాలు ఆ మహనీయుడి వలన కలిగినప్పటికి, వారు ఆశించిన స్థాయిలో మనం ముందుకు పోలేకపోయామన్నారు. ఏ సదుపాయాలు లేని రోజుల్లో వారు విదేశీ విద్యను అభ్యసించి, విదేశాల్లో మన్ననలు పొందడం వారి యొక్క బహుముఖ ప్రతిభకు నిదర్శనం అని మంత్రి అన్నారు. (తరువాయి 4లో...)

## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

పోలీస్ సిబ్బందితో కలసి హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ

ప్రజలు సామరస్య వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలి

హోలీ పండుగలోని రంగులన్ని, సిబ్బంది కుటుంబాల్లో సంతోషాన్ని, ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తున్నా

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్






## దళిత ఎమ్మెల్యేకు తీవ్ర అవమానం

తాను ఆవిష్కరించిన శిలాఫలకం పై తన పేరు లేకపోవడంతో ఖంగుతిన్న ఎమ్మెల్యే

వేదిక పైకి ఎక్కకుండానే అవమాన భారంతో వెనుదిరిగిన సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్

ఇంకా వైసీపీ మత్తులో అధికారుల సంఘం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో దళిత ఎమ్మెల్యేకి తీవ్ర అవమానం జరిగింది. తాను విరాళం అందించి, ఆవిష్కరించిన శిలాఫలకం పై తన పేరు లేకపోవడంతో ఆయన ఖంగుతిన్నారు. సభా వేదిక పైకి పిలుస్తున్నా అవమానభారంతో ఆ ఎమ్మెల్యే అక్కడనుండి వెళ్ళిపోయారు. ఇదంతా జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శుక్రవారం చోటుచేసుకుంది.



# డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు పోవాలి








వారి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికం లేని సమాజానికి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాటశాలల్లో డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటుచేయడంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి వారి జీవిత చరిత్ర విద్యార్థులకు తెలిసేలా పుస్తకాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. నేడు రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో సంస్కరణలతో పాటు వసతులకు పెద్ద పీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సంక్షేమ హాస్టల్ విద్యార్ధులకు నాణ్యమైన భోజనం అందేలా సన్న బియాన్ని సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఎస్.సి., ఎస్.టి అట్రాసిటి కేసుల బాధితులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో వున్నటు వంటి నిధులను 40 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందిని, ఇంకా 20 కోట్ల రూపాయలు బకాయలు ఉన్నాయని, మే నాటికి పూర్తిగా నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు కలెక్టరేట్ లో మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాల సంతోషం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘాలకు అభినందనీయమన్నారు. ఈ రోజు రాజ్యాంగం అమలు జరుగుచున్నదంటే ఆ రోజు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో వ్రాసిన రాజ్యాంగం వల్లనే అని అన్నారు. అలాంటి పెద్దల ఆశయాలను మనమంతా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు రావాలన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేసారని, వారి స్ఫూర్తితో నేడు రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యోగులు, సంఘాలు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల ఎంఈవో బత్తుల నాగేంద్రవదన్, పల్నాడు జిల్లా డిఆర్ఓ మురళి, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ కిరణ్ కుమార్ రెడ్డి, ఏపీఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కూచిపూడి శరత్ బాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యకులు, ఈదర విజయ భాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. సునీల్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు జూపల్లి రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, గంట సుబ్బారావు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యేకు తీవ్ర అవమానం



వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో పాటుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత హాజరయ్యారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి స్వామి ఆవిష్కరించగా, శిలాఫలకాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన బి ఎన్ విజయకుమార్ శిలాఫలకం పై తన పేరు లేకపోవడంతో ఖంగుతిన్నారు. వేదిక పైకి అతిథులను పిలుస్తున్నా అవమానభారంతో ఎమ్మెల్యే సభాస్థలి నుండి వెళ్లిపోయారు. శిలాఫలకం పై పేర్లు ఏర్పాటు చేయడంలో వివాదం నెలకొంది. శిలాఫలకం పై డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో పాటు ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పేర్లు ఉన్నాయి. అయితే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పేరుపైన ఒంగోలు పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి పేరు ఉండటంతో మరిన్ని విమర్శలకు శిలాఫలకం తావు ఇచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎన్ విజయ కుమార్ అభిమానులు తమ ఎమ్మెల్యే పేరు శిలాఫలకం పై లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. తమ ఎమ్మెల్యే పై ఉద్దేశపూర్వకంగానే కుట్ర చేశారని ఆరోపణలు చేశారు. ఏదేమైనా దళిత ఎమ్మెల్యేకు జరిగిన అవమానం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికారుల సంఘానికి ఇంకా వైసీపీ మత్తు వీడలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి వైవీ సుబ్బారెడ్డి పేరు లిఖించారంటే వారికి వైసీపీ ప్రజాప్రతినిధుల పై భక్తి ఏ మేర ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చని పలువురు చెబుతున్నారు. మొత్తానికి అధికారుల మనసుల్లో ఎవరికి ఏ మేర స్థానం ఉందో ఈ శిలాఫలకం నిరూపించిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.



## విజయసాయిరెడ్డి రాజకీయ బ్రోకర్

జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల వైసిపి నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ వైసీపీలో ముఖ్య నాయకుడిగా వ్యవహరించిన విజయ్ సాయిరెడ్డి పార్టీలో కుల రాజకీయాలు తీసుకువచ్చారని ఆరోపించారు. వైసీపీ పార్టీలో ఆయన పనిచేసిన విధానం చూస్తుంటే చంద్రబాబు నాయుడు కోసమే అని విమర్శించారు. పార్టీని అడ్డుపెట్టుకొని విజయసాయిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎదిగారన్నారు. నేడు అధికారం పోయాక కేంద్రంలో వారికి దగ్గర అయ్యేందుకు విజయసాయిరెడ్డి బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విజయసారెడ్డి వలన తెలంగాణలో కెసిఆర్ కుమార్తె కవిత జైలుకు వెళ్లింది నిజమా కాదా అని విజయ్ సాయి రెడ్డిని ప్రశ్నించారు. సాయి రెడ్డి చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకే భాజపా, టిడిపి పార్టీలతో ఆయన లాలూచీ పడుతున్నారని విమర్శించారు. విజయసాయిరెడ్డి ఆరోపిస్తున్నట్లు కాకినాడ పోర్ట్‌లో వైవి సుబ్బారెడ్డికి, ఆయన కుమారుడు విక్రాంత్ రెడ్డికి సంబంధం ఉన్నట్లు విజయసాయిరెడ్డి నిరూపిస్తారా అని ప్రశ్నించారు. వైవీ సుబ్బారెడ్డికి వెన్నుపోటు పొడిచింది విజయ్‌సాయి రెడ్డి కాదా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి ప్రవర్తనను వైసీపీ శ్రేణులు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మీడియా సమావేశంలో సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కెవి ప్రసాద్, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, వై వెంకటేశ్వరరావు, పిగిలి శ్రీనివాసరావు, దేవా, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)**

హెూలీ పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన హెూలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీతో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పలువురు సిబ్బంది ఎస్పీకి రంగులు పూసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది, పిల్లలకు జిల్లా ఎస్పీ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై విజయానికి సంకేతంగా నిర్వహించేది హెూలీ పండుగని, ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందం, శాంతిని నింపాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో హెూలీ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. హెూలీ పండుగను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, హాని కలిగించకుండా రంగులు చల్లుకోవాలన్నారు. సహజ సిద్ధమైన, ఆరోగ్యానికి హాని చేయని రంగులను మాత్రమే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారిని ఇబ్బంది పెట్టకుండా, పండుగను జరుపుకోవాలని, నీటిని వృథా చేయకుండా, పర్యావరణానికి హాని కలిగించకుండా హెూలీని జరుపుకోవాలి. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకోవాలని, ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఆర్ఐ రమణారెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.






# విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం

## వామపక్ష, కార్మిక సంఘాల నాయకుల పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయరాదంటూ ఒంగోలు ఆర్టీసీ డిపో సెంటర్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు కేటాయించి సదరు డబ్బును ఫ్యాక్టరీ అవసరాలకు ఉపయోగించుకోకుండా అప్పులు తీర్చడానికి మాత్రమే వాడుకోవాలని ఆంక్షలు పెట్టడం దుర్మార్గమన్నారు. అప్పులు తీర్చిన తరువాత కార్పొరేట్ వారికి కారు చౌకగా అమ్మే ప్రయత్నం చేస్తున్నదన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు ఎన్నికల సమయంలో ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షిస్తామని ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కేవలం సెంటిమెంటులతో పని జరగదని నష్టాలు భరించలేని స్థాయిలో ఉంటే కష్టమని చెప్పడాన్ని తప్పుపట్టారు సిపిఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.కె.మాబు మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీని సాధించడానికి ఈ రాష్ట్ర ప్రజానీకం అనేక త్యాగాలు చేసిందని 32 మంది బలిదానాలతో అది సాధించబడిందని అంతటి చరిత్ర కలిగిన ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షించుకోవడానికి కేవలం కార్మికులు లేదా ప్రజాసంఘాలు పార్టీలు మాత్రమే ఉద్యమిస్తే చాలదని దీనిని ప్రజా ఉద్యమంగా భావించి ప్రజలంతా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఏఐఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎమ్. యస్. సాయి మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించనిదే బ్రతికి బట్టకట్టదని కేంద్ర ప్రభుత్వం ఎలాగైనా ప్రైవేట్ పరం చేసి తీరాలని కంకణం కట్టుకున్నదని తెలిపారు ఐ.ఫ్.టి.యు రాష్ట్ర నాయకులు మోహన్ మాట్లాడుతూ దాదాపు మూడు లక్షల విలువైన ఫ్యాక్టరీని కారు చౌకగా అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నిందని ప్రజా పోరాటం ద్వారానే ఫ్యాక్టరీని రక్షించుకోగలమని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు ఆర్.వెంకట్రావు,కె.వీరారెడ్డి,ఆర్.రామకృష్ణ,యం. ఎ.సలార్,శ్రీరామ్ శ్రీనివాస్, ఆర్.లక్ష్మి, టి.ప్రభాకర్,సిపిఎం నాయకులు జి రమేష్,గంతెనపల్లి శ్రీనివాసులు చీకటి శ్రీనివాసులు ఏ.ఐ.ఎఫ్.టి.యు లలిత కుమారి, వివిధ ప్రజాసంఘాల,కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఐక్యత, ప్రేమ, సామరస్యానికి ప్రతీక హోలీ

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఓ సందేశాన్ని



విడుదల చేశారు. హోలీ పండుగ రంగుల సమ్మేళనం మాత్రమే గాక, ఐక్యత, ప్రేమ, సామరస్యానికి ప్రతీక, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే రంగులు పండుగ అని, సామాజిక సమగ్రతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రతి ఒక్కరికి సంతోషం, శాంతి, మానవతా విలువలు అందించాలని మంత్రి ఆనం ఆకాంక్షించారు. హోలీ పండుగ సందేశం ద్వేషానికి దూరంగా, స్నేహాన్ని పెంపొందించేలా మారాలని, సమాజంలో సదభిప్రాయాలు, సద్భావన, సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు అందరూ ముందుకు రావాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎంపీ ఆదాల, మాజీ మంత్రి కాకాణి భేటీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నెల్లూరు నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కాకాణి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పలు అంశాలపైన, జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు యాదవ్, యేసు నాయుడు, మల్లు సుధాకర్ రెడ్డి, వై వి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మీరెడ్డి, నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని, తదితరులు ఉన్నారు.

# ఆదాలకు సత్కారం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్యాలయంలో రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన కేసరి శ్యాం సింగ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వాణిజ్య మండల విభాగం అధ్యక్షులుగా నియమితులైన కొండ సతీష్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా పార్టీ పదవులు పొందిన ఇరువురు నాయకులు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా పార్టీ పదవులు చేపట్టిన ఇరువురు నాయకులను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించి పార్టీ బలపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చల్లా మస్తాన్ రెడ్డి, పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, కొండేటి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# వైసీపీ ముస్లిం మైనారిటీ నేత షబ్బీర్‌కు ఆదాల పరామర్శ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్‌కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్‌ను నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఈ మేరకు శుక్రవారం నెల్లూరు నగరంలోని హరినాధపురంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షబ్బీర్‌ను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు పరామర్శించి ధైర్యం చెప్పారు. ముస్లిం మైనారిటీ నేత షేక్ షబ్బీర్‌ను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు యాదవ్, యేసు నాయుడు, మల్ల సుధాకర్ రెడ్డి, వై వి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మీరెడ్డి, నాగ శ్రీనివాసులురెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

# లేఔట్లకు అక్రమంగా మట్టి తరలింపు

## అధికారులకు తెలియడంతో సద్దుమణిగిన మట్టితోలకం



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 14)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవిన్యూ పరిధిలోని ఆలకుంట చెరువు నుండి అక్కరపాక పెట్రోల్ బంక్ పక్కన ఉన్న లేఅవుట్ కు ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. మండలాల పరిధిలో కొంత భూమిని కొనుక్కోవడం లేఔట్లను వేయడం అనుమతులు లేకపోయినా అక్రమంగా మట్టిని తరలించడం సరా మామూలే అయిపోయింది. అధికారులు ఇకనైనా స్పందించి అక్రమ మట్టి తోలకాన్ని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కలెక్టరేట్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులోనూ వివక్షే!

## రోడ్ వ్యూతో ప్రకాశం, జాషువా విగ్రహాలు
## దగ్గరికొచ్చి చూస్తేనే కనిపించేలా అంబేద్కర్ విగ్రహం
## దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 ఏళ్ళకు, జిల్లా ఏర్పాటైన 55 ఏళ్ళకు కలెక్టరేట్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయటం పట్ల దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మిశ్రమ స్పందన వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరైన నాగేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులోనూ మనువాదుల మార్కు వివక్ష కనిపించిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేసే వేదికైన కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం, ప్రజా కవి గుర్రం జాషువా విగ్రహాలు రోడ్డున వెళ్లే ప్రజలకు కనిపించేలా అనుమతులు ఇచ్చిన అధికారులు, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో వివక్ష చూపారన్నారు. దగ్గరకు వచ్చి చూస్తే కానీ అంబేద్కర్ విగ్రహం కలెక్టరేట్లో ఉన్నట్టు తెలియటం లేదన్నారు. 1970లో ఏర్పాటైన ఒంగోలు జిల్లాకు, మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పేరు పెట్టిన క్రమంలో ప్రకాశం పంతులు విగ్రహం, 1985లో జరిగిన కారంచేడు మారణ హోమం నేపథ్యంలో జాషువా విగ్రహం కలెక్టరేట్లో ఏర్పాటు చేశారన్నారు. సినిమాల్లో, టీవీ సీరియళ్లలో కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ ఫోటోలు కనిపిస్తున్నాయని, నిజమైన ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం అంబేద్కర్ ఫోటో ఉండటం లేదన్నారు. గతంలో కేవలం ముఖ్యమంత్రి ఫోటో మాత్రమే ప్రభుత్వ ఆఫీసుల్లో ఉండేవని, ఇప్పుడు ఉపముఖ్యమంత్రి ఫోటో కూడా పెడుతున్నారన్నారు. అన్ని మతాలు సమానమని చెబుతున్న లౌకిక దేశంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో హిందూ దేవుళ్ళ ఫోటోలకు మాత్రమే పూజలు చేస్తున్నారన్నారు. లౌకిక రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ఫోటో మాత్రం, అంబేద్కర్ రాజ్యాంగం అమలు అయ్యే ప్రభుత్వ కార్యాలయంలో ఉండకపోవటం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి రోడ్ వ్యూ లేకుండా ఏర్పాటు చేసేందుకే అధికారులు పర్మిషన్ ఇచ్చారన్నారు. ప్రజలు ఇలాంటి వివక్షను గమనిస్తూనే ఉంటారని, సరైన సందర్భంలో మాత్రమే ప్రభుత్వాలకు సమాధానం చెప్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్లలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి ఆగమన రాజు, ఎస్టీ సంఘ నాయకులు గంటా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారవీడులో జనసేన ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 14)



జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దారవీడులోని కుంటలో ఆ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నడు జరగని జనసేన పండుగ గ్రామగ్రామాన జరుగుతుందని చిన్నపాల్ తెలిపారు. గెలిచి విజయోత్సవ సభ నిర్వహించుకుందామని చెప్పినట్లుగానే అధినేత చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాకం సందీప్, జడ్డ రాజు, ఎనిబెర జాని, కొదమల బాబు, వెంకటేశ్వర్లు, ఆవుల రాజు, వినయ్ కుమార్, శ్రీరామ్, పాపయ్య, సతీష్, నాగేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముప్పవరం వద్ద మూసీపై నేల నిర్మాణం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

ముప్పవరం, లక్ష్మక్కపాలెం మధ్యలో ఉన్న ముసి ఏరుపై నేల చట్ట నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. మార్చి 8 నుంచి 17 వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ముప్పవరం, మిట్టపాలెం, పెరిదేపి గ్రామాల్లో పర్యటిస్తున్న సిపిఎం బృందానికి ప్రజలు ముప్పవరం వద్ద ముసిపై చప్టా నిర్మాణం చేస్తే ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఒంగోలు నుండి టంగుటూరు మీదుగా కొండేపి రావడానికి సుమారు 40 కిలోమీటర్లు దూరం ఉంటుందని, అదే ఇక్కడ చప్ట నిర్మాణం చేయడం ద్వారా దూరం 26 - 27 కిలోమీటర్ల ఉంటుందని అన్నారు. పొందూరు నుండి కొండేపి చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలకు ఈ రహదారి మార్గం చాలా సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ముసి ఏరు పై ఉన్న చెక్ డాముల వల్ల అక్కడక్కడ నీరు లోతుగా ఉంటున్నదని అన్నారు. నీరు లేని సమయంలో ప్రజలు ఇరువైపులకు మోటారు వాహనాలు, ఆటోలు మీద ప్రయాణం చేసేటువంటి పరిస్థితి ఉంటుందన్నారు. అలవాటుగా నీరువున్న సమయంలో కూడా ప్రయాణాలు చేసి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముప్పవరం, లక్ష్మక్కపాలెం మధ్యలో ముసిపై నేల చప్ట నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, మండల నాయకులు జి. వందనం, లక్కేపోగు సుధాకర్, గడ్డం సురేష్, సిహెచ్ అంకయ్య, సీదళ్ళ ఏడుకొండలు, జి గోపి, నవీన్, జి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా అభివృద్ధికి రూ.40 లక్షలు కేటాయించండి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 14)



వినుకొండలో ఈద్గా మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని, ఈద్గా అభివృద్ధికి వినుకొండ పురపాలక సంఘం నుండి రూ.40 లక్షల రూపాయల నిధులు కేటాయించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల కబ్రస్థాన్ శుభ్రం చేసేందుకు 5 లక్షలతో పరిపాలక సంఘం చేపట్టిన పనులను చీఫ్ విప్ జిబి ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గా అభివృద్ధి చేయాలని ముస్లిం పెద్దలు తమకు విన్నవించడం జరిగిందన్నారు. ఈద్గా ప్రాంగణ చదును చేయటం, చుట్టూ ప్రహరీ, గేట్లు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.40 లక్షల నిధులు కేటాయించేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని ఆయన మున్సిపల్ చైర్మన్, అధికారులను ఆదేశించారు. ఈద్గా నిర్మాణం



పనులకు సంబంధించి ముస్లిం సోదరులతో కలిసి సగం నిధులు శివశక్తి ఫౌండేషన్ అందిస్తుందని వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా వినుకొండ కబ్రస్తాన్‌లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, సిమెంటు రోడ్లు, వీధి లైట్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో కబ్రస్థాన్ను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. ఇమాములు, బహుజన్లకు గత వైసిపి ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని, ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు మౌజన్లకు, ఇమామ్లకు రావలసిన జీతాల బకాయిలను చెల్లించి ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రతినెల జీతాలు వాళ్ళ అకౌంట్లోకి జమ అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఉర్దూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనారిటీ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముస్లిం సోదరులు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుఖాన్, చెరుకుంపాలెం షమీం, పివి సురేష్ బాబు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి నియోజకవర్గానికి

# పట్టిన అష్టదరిద్రం కాకాణే

### దళితులకు ద్రోహం చేసినందుకు ఆయనకు డాక్టరేట్ ఇవ్వాల్సింది

### మీడియాతో సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)**

నోరు అదుపులో పెట్టుకోకపోతే వల్లభనేని, పోసానికి పట్టిన గతే ఖాయం అని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కాకాణికి సూచించారు. కాకాణి వాడుతున్న అసభ్య పదజాలంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటాచలంలో మీడియాతో వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కాకాణి గోవర్ధన్ రెడ్డి వాడుతున్న బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో దొరికే మొత్తం ఫినాయిల్ ను తెచ్చి శుభ్రం చేసినా కాకాణి నోటి గబ్బుపోయేలా కనిపించడం లేదన్నారు. గోవర్ధన్ రెడ్డి పదేపదే చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, వాడుతున్న అసభ్య పదజాలంపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. ప్రజాస్వామ్యంలో హుందా రాజకీయాలు ఉండాలి కానీ ఓటమి ఫ్రస్టేషన్ తో నోటికొచ్చినట్టు మాట్లాడటం దుర్మార్గమని పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేతో పాటు మంత్రి పదవి వెలగబెట్టిన వ్యక్తి మాట్లాడే భాష ఇదా..అని ప్రజలు ఈసడించుకుంటున్నారు ఈ మధ్య గోవర్ధన్ రెడ్డి పేరు ముందు డాక్టర్ అని రాయడం పేపర్లలో చూస్తున్నామన్నారు.



సాధారణంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి, వివిధ అంశాలపై పరిశోధనలు చేసిన వారికి యూనివర్సిటీలు డాక్టరేట్లు ప్రదానం చేస్తాయని తెలుసుకున్నామన్నారు. కానీ గోవర్ధన్ రెడ్డి ఏ అంశం మీద పరిశోధన చేశాడో తెలియదు కానీ కొన్ని విషయాల్లో మాత్రం ఆయనకు కచ్చితంగా డాక్టరేట్ ఇవ్వాల్సిందేనన్నారు. వావిలేటిపాడులో కోట్లాది రూపాయల విలువైన దళితుల భూములను ఆక్రమించినందుకు, టీడీపీ నాయకుల ఆస్తులను కక్షపూరితంగా విధ్వంసం చేసినందుకు, ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేసిన ఎస్సైను ప్రోత్సహించినందుకు, దళితులను చంపి తప్పించుకోవడం ఎలా అనే అంశంపైనా కాకాణికి కచ్చితంగా డాక్టర్ ఇవ్వాలన్నారు. రాజకీయ ఉద్యమాల్లోకి హిజ్రాలను ఉసిగొల్పిన విషయంలోనూ డాక్టరేట్ పొందేందుకు కాకాణి అర్హుడు అని ఎద్దేవా చేశారు. నోటికొచ్చినట్టు అడ్డమైన భాషను మాట్లాడుతున్నందుకే వైసీపీ అధిష్టానం ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినట్టుందన్నారు. రాష్ట్రంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి నీచుడు, నికృష్టుడు లేడన్నారు. వరదాపురం రుస్తుం మైన్ లో సోమిరెడ్డి చేపట్టిన సత్యాగ్రహ దీక్షలోకి హిజ్రాలను పంపి ఇప్పుడు సిగ్గులేకుండా తనకు సంబంధం లేదంటున్నాడు. భూమికి మూడు అడుగులు ఉండే కాకాణి గోవర్ధన్ రెడ్డి మా నాయకుడి గురించి మాట్లాడటం హాస్యస్పదమన్నారు. మా నాయకుడు సోమిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం కాదు..దళితులమైన మాపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన పెద్దమనిషి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు చేసేందేమీ లేకపోగా గబ్బునోరుతో బజారు మనిషిలా మాట్లాడుతున్నాడు. సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువును గ్రావెల్ కోసం కొల్లగొట్టేశాడు. జగనన్న కాలనీలకు అవినీతిమయంగా మార్చేశాడన్నారు. 2014 ఎన్నికల్లో ఓట్ల కోసం గోవా నుంచి కల్తీ మద్యం తెప్పించి ఎందరో అమాయకుల చావుకు కారణమయ్యాడన్నారు. జకాకాణి ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఆయనకు వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళికి పట్టిన గతి పట్టడం కాయమన్నారు. సోమిరెడ్డిని తిట్టడంతోనే దినచర్య ప్రారంభించే కాకాణి ఇప్పటికైనా బూతుపురాణానికి స్వస్తి పలకకపోతే త్వరలోనే గూబ పగలడం ఖాయమని హెచ్చరించారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 14)**

మార్కాపురంలోని మార్కెట్ యార్డ్ నందు ఏ.పీ.మార్కెఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగలు, కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ దళారుల నుంచి రైతులను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం కందులు, శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర రైతులకు కల్పించేందుకు శనగలతో పాటు కందులు, మినుములు ఈ కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేస్తారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఏడీఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కందులు రూ.7550, శనగలు రూ.5650 కు మార్కుఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని, కంది, శనగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ డీఎం హరి కృష్ణ, మార్కాపురం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, పిఏసియస్ రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు రామాజనేయరెడ్డి, వెంకట్‌రెడ్డి, కాకర్ల శ్రీను యాదవ్, మార్కాపురం మండల రైతుసేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హరిహర సుతునికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 14)**

స్థానిక సొసైటీ కాలనీలోని శ్రీ మాతా అన్న పూర్ణేశ్వరి ఆలయంలో కొలువుదీరిన హరిహర సుతుడిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించి, మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి పుట్టిన రోజు పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆహ్వానం



మేరకు ఎమ్మెల్యే జూలకంటి ఆలయంలో జరుగుతునన్న పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదపండితులు స్వామి వారికి పంచామృతాలతో నిర్వహించే అభిషేకాలను తిలకరించారు. విశేషాలంకరణలో ఉన్న స్వామికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతం అవుతున్న దోబీ ఘాట్లు ఆక్రమణదారుల నుంచి కాపాడాలి





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 14)**

మండల కేంద్రంలోని రజక కులస్తులకు ఇచ్చిన సర్వే నెంబర్ 52 బార్ వన్ ఎలో ఎనిమిది ఎకరాల 12 సెంట్లు ధోబికాట్ల భూమి అన్యాక్రాంతమవుతుందని దీనిని ప్రభుత్వాధికారులు జోక్యం చేసుకొని కాపాడాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు రాయల మాలకొండయ్యలు తెలిపారు. శుక్రవారం హనుమంతునిపాడులో జరిగిన ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా ధోబి గాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం నాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు ఆదరణ కింద రజక వృత్తిదారుల కులవృత్తిని కాపాడుతూ ఉపాధి కల్పించుట కోసం బోర్వేసి ధోబి ఘాట్లు నిర్మించారు. నాటినుండి 90 కుటుంబాలకు చెందిన రజకులు వాటి నా ఆధారం చేసుకుని జీవనాధారం కొనసాగించారు . కొంత కాలా క్రితం బోరును అక్రమంగా దొంగలించక దోబీ ఘాట్లు మూలనపడ్డాయి అప్పటినుండి స్థానిక పేదలు గత పది సంవత్సరాల కాలంలో అధికారులకు వినతి స్తున్నప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. నేటి కూటమి ప్రభుత్వం బీసీలకు ఆదరణ పథకం తిరిగి ముందుకు తీసుకురావడం వలన ఈ పథకం ద్వారా ధోబి ఘాట్లను అభివృద్ధి చేసి తిరిగి రజక వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దోబీఘాట్ల స్థలమునకు ఆక్రమ దారులు కంచి వేసి ఆక్రమిస్తున్నారని కొంత స్థలం పంటలు వేస్తున్నారని , మరికొంత స్థలాన్ని ఇతర అవసరాలకు ఈ రకంగా మొత్తం స్థలాన్ని అన్యాక్రాంతం చేశారని తెలిపారు. రెవెన్యూ సదస్సులు ఇదే విషయంపై ఫిర్యాదు చేయగా సర్వే చేసి హద్దులేసి మీ స్థలం మీకు అప్పచెబుతామన్న అధికారుల హామీ నేటికీ నెరవేరలేదని తెలిపారు. ఇదే క్రమంలో గ్రామంలో డ్రైనేజీ నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రజక కాలనీలో డ్రైనేజీ లేదని పారిశుధ్యం అధ్వానంగా ఉందని తెలిపారు ఎస్సీ మాదిగ పాలెం లో రోడ్డు నిర్మాణం పనుల వలన సాగర్ పైపులైను పగిలిపోవడంతో గత కొంత కాలం నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పైపులైన్ మరమత్తులు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని దళితవాడలో ఉన్న వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారిపోయిందని ఈ ట్యాంకర్‌కు నీళ్లు సప్లై చేస్తున్న బోరు చెడిపోవడంతో వాడుక నీరు సమస్య దళితవాడలో ముందుకు వచ్చిందని, వేసవిలో నీటి సమస్య మరింత తీవ్రంగా ముందుకు వస్తుందని బోరును రిపేరు చేయించి వాడుకునేరును సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల బాలకృష్ణ ,చందు తిరుమల్పాడి ,నాగేశ్వర్ ,వినుకొండ చెన్నయ్య, బ్రహ్మయ్య ,తిరుమలపూడి చెన్నమ్మ ,చీమల దీన్నే చిన్న కుమారి, ఆర్ నూరి చెన్నారావు, లక్ష్మయ్య ,మాచర్ల బాలుడు ,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని బలోపేతం చేస్తాం

### జనసేన కార్పొరేటర్లు

### ఘనంగా ఆవిర్భావ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)**

మాజీ మంత్రి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఒంగోలు కార్పొరేషన్ లోని ఆ పార్టీ కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులో ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వీర మహిళలు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మరిల్లులో కేక్ కట్‌చేసి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు తొలుత పార్టీ వ్యవస్థాపకులు,పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలినేని నేత్రుత్వంలో పార్టీని, జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామని పునరుద్ఘాటించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. గత పుష్కర కాలంగా మంచి ఆశయంతో పార్టీని నడిపి నేడు అద్భుతమైన విజయం సాధించారని కొనియాడారు. ఇంతటితో ఆగకుండా పార్టీని ఇంకా ఉన్నత స్థితికి చేర్చేందుకు సైనికులుగా కష్టపడతామని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాలినేని లాంటి నాయకులు నేడు జనసేన పార్టీలో ఉన్నారని, వారి అనుభవం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ఎంతో ఉపయుక్తం అవుతుందని తెలిపారు. నేడు కూటమి లొ ఉన్నందున అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అందరి తొ కలసి పనిచేస్తామని పేర్కొన్నారు.ఎటువంటి భేషజాలకు తావు ఉండదన్నారు. ఈరోజు కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు ఈదర సురేష్ బాబు, యనమదల నాగరాజు, గోపాలరెడ్డి, లక్ష్మి కోటేశ్వరమ్మ, తాడి కృష్ణలత, నీలం సరోజ, ఎండేటి పద్మ, పార్టీ నాయకులు గోలి తిరుపతిరావు, అజీస్, తాతపూడి కరుణాకర్, బండారు శేషగిరి, నాగరాజు, కుంచాల శ్రీనివాసరావు, మహేష్, తన్నీరు నాగేశ్వరరావు, గండు మధు, నీలంరాజు, రాఘవ ఎండేటి రంగారవు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అలాగాయపాలెం, కరేడు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 14)**



మండల పరిధిలోని 33 కేవి భీమవరం ఫీడర్ చాకిచర్ల నుంచి కరేడు సబ్‌స్టేషన్ మధ్యలో ట్రీ కటింగ్ ఉన్నందున అలగాయపాలెం ,కరేడు సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సరఫరా శనివారం ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు ఆపివేయబడుతుందన్నారు. ఈ విషయాన్నీ ప్రజలందరూ గమనించి కరెంటు డిపార్ట్మెంట్ వారితో సంహరించగలరని ఉలవపాడు మండలం ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ పి శ్రీనివాసులు తెలియజేశారు.

## పంటలు పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారిణి బి జ్యోతి, సీనియర్ సైంటిస్ట్ కనక మహాలక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 14)**







మండల పరిధిలోని కె. రాజుపాలెం గ్రామంలో శుక్రవారం మామిడి తోటల రైతులతో నూజివీడు ఉద్యాన పరిశోధన కేంద్రం నుండి వచ్చిన సీనియర్ సైంటిస్ట్ కనక మహాలక్ష్మి రైతులతో మాట్లాడుతూ నల్ల తామర పురుగు ,తేనె మంచి పురుగు ఉధృతి ఎక్కువ ఉన్నందువలన, దీనివల్ల ఎక్కువ నష్టం చేకూరుతుందని తెలిపారు. దీని నివారణకు బూప్రోఫెజిన్ ఎసిపేట్ కెమికల్స్ 1.5గ్రా,లీటర్ పిచికారి చేయాలని సూచించారు అలాగే నివారణకు రైతులు పసుపు, బులుగు జిగురు అట్టలను వాడాలని తెలియజేశారు.జిగురు అట్టలు అందుబాటులో లేనిచో కాటన్ చీరలను జిగురు పదార్థాలలో ముంచి వాటిని చెట్టుల మధ్యలో కట్టమన్నారు. అలాగే ఆంత్రక్నోస్ పక్షి తెగులు కూడా మామిడి తోటలో ఉధృతి ఎక్కువ ఉందని తెలియజేశారు. దీని నివారణకు సాఫ్ మందును పిచికారి చేయమన్నారు. అలాగే తోటలలో వచ్చిన పూత ,పిందే రాలకుండా ఉండాలంటే వన్‌టైం నీటి తడులు సక్రమంగా ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిని బి. జ్యోతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యానాదుల స్మశానవాటిక సమస్యను పరిష్కరించాలి

### సిపిఎం డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 14)**

కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో నివాసముంటున్న యానాది కుటుంబాలకు సుమారు 20 సంవత్సరాల క్రిందట రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలాన్ని అలుగు వాగు దగ్గర ప్రభుత్వం వారు కేటాయించారు. అప్పటి నుంచి వారు ఆ స్థలాన్ని వినియోగించు కుంటున్నారు. కంభం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా స్మశాన వాటిక స్థలాన్ని సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. మా పరిశీలనలో అనేక సమస్యలు స్థానికులు చెప్పటం జరిగింది. ప్రధానంగా ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో దారి మార్గం కూడా సరిగ్గా లేకుండా రెండు రైల్వే ట్రాకులు దాటి వెళ్లాల్సి ఉన్నది. రైల్వే సంస్థ వారు స్మశాన స్థలంలో మట్టి తోలి గుంటలు చేశారు కొంత స్థలాన్ని రైల్వే కొత్త ట్రాక్ నిర్మాణంలో సుమారు అర ఎకరాకు పైగా స్థలం పోయింది. ఒకపక్క కంప చెట్లు, మరోపక్క ప్రొక్లైన్తో తవ్విన గుంతలు, రైల్వే ట్రాక్ చనిపోయిన వారిని పూడ్చి పెట్టటానికి వీలు లేకుండా ఉన్నది. వర్షం పడితే నడవడానికి చాలా ఇబ్బందిగా ఉన్నది. రెవెన్యూ అధికారులు మొత్తం స్థలాన్ని సర్వే చేసి కంపను తొలగించి గుంతలను పూడ్చి ఆక్రమణలకు గురి కాకుండా ఫెన్సింగ్ వేసి సమస్యను పరిష్కరించాలని కంభం మండల సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తోట తిరుపతిరావు, కంభం మండల కార్యదర్శి షేక్ అన్వర్, స్థానిక నాయకులు శ్రీను, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మే నెలాఖరు కల్లా ఎస్సీ ,ఎస్టీ రిలీఫ్ బకాయిలకు నిధులు విడుదల

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ లెవెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తాం
### ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సత్వరమే ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం
### దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞాపనతో
### అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేదికలో వెల్లడించిన మంత్రి స్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రిలీఫ్ బకాయిలను చెల్లించేందుకు మే నెలాఖరుకల్లా నిధులు విడుదల చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వచ్చిన మంత్రి స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను నాగేంద్ర మంత్రి స్వామి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏడాదికి రెండుసార్లు జరగాల్సిన స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు రాష్ట్రంలో సక్రమంగా జరగటం లేదన్నారు. చివరి స్టేట్ కమిటీ సమావేశం 2021 ఫిబ్రవరి 4న వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఒక్క సమావేశం కూడా జరగలేదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసుల్లో బాధితులకు రిలీఫ్ మంజూరు కావడం లేదని, 2022లో నమోదైన కేసులకు ఇంతవరకూ రిలీఫ్ ఇవ్వలేదని నాగేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో బాధిత కుటుంబ సభ్యులకు 90 రోజుల్లో ఇవ్వాల్సిన ఉద్యోగాలు, రిలీఫ్ ఏళ్ళు గడుస్తున్నా ఇవ్వటం లేదన్నారు. 30 ఏళ్ళు ఉద్యోగం చేసి, మరణించిన ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ సభ్యులకి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో నో ప్రాపర్టీ సర్టిఫికేట్ జారీ చేస్తున్న రెవెన్యూ అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో హతుల, బలవన్మరణ మృతుల కుటుంబ సభ్యులు డిపెండెంట్లా కాదా ? మ్యారీడా ? అన్ మ్యారీడా అని కోర్రీల మీద కోర్రీలు వేస్తూ, ఉద్యోగాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు. 2021 ఆగస్టు 15న మూడో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న ఎస్సీ విద్యార్థిని నల్లపు రమ్య హత్య కేసులో, ఆమె సోదరి మౌనికకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, రమ్య తల్లిదండ్రులు వెంకటరావు జ్యోతి దంపతులకు 10 లక్షల రూపాయల రిలీఫ్ ఇచ్చారన్నారు. ఇవి కాకుండా చట్టంలో చెప్పినట్టుగా బాధిత కుటుంబానికి 5 ఎకరాల పొలం, 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో అధికారుల మైండ్ సెట్ కేసు కేసుకీ మారిపోతుందన్నారు. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అవగాహన కోసం రాష్ట్రంలోని కలెక్టర్లు ఎస్పీలు డిఎస్పీలకు వర్క్ షాపు నిర్వహించాలని నాగేంద్ర మంత్రి స్వామిని కోరారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాగార్జున యూనివర్సిటీలో వర్క్ షాప్ జరిగిందని నాగేంద్ర మంత్రి స్వామికి గుర్తు చేశారు. నీలం నాగేంద్ర ప్రస్తావించిన సమస్యలను ఆలకించిన మంత్రి స్వామి మాట్లాడుతూ, మే నెలాఖరుకల్లా ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ బకాయిలు చెల్లిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఉద్యోగాల మంజూరులో జాప్యం జరగకుండా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఫాల్స్ చేయబడిన ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ స్టేజి రిలీఫ్ ఇచ్చేందుకు ఎస్పీకి, ప్రభుత్వానికి లేఖ రాస్తానన్నారు. వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన స్టేట్ లెవెల్ హైపర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, దళితుల సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని స్వామి చెప్పారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేదిక మీద సైతం పేర్కొన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య దళిత నాయకులు కాకుమాను రవి కసుకుర్తి ఆగమన రాజు, ఎస్టీ సంఘ నాయకులు గంటా సుబ్బారావు తదితరులు ఉన్నారు.





## ఘనంగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, సత్యవేడు, మార్చి 14)
తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం బస్టాండ్ ఆవరణంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరదయ్య పాలెం నందు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా కార్యకర్తలతో ఆవిర్భావ దినోత్సవ పండుగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాగే జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిననాటి నుంచి రాష్ట కోసం, రాష్ట ప్రజల భవిష్యత్తు కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ ఎంఎల్ఏ గా కూడా గెలవలేదు అనే స్థాయి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం స్థాయి హోదాకి రావడమే కాక పదవి అంటే హోదా కాదు ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత అని, నమ్మే గొప్ప నాయకత్వంలో మేము అంత కలిసి పని చేస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందన్నారు. అలాగే రాబోవు రోజుల్లో జనసేన నాయకులు వీరమహిళలు, కార్యకర్తలు అందురు కలిసి పార్టీని నియోజకవర్గ స్థాయిలో బలోపేతం దిశగా అందరం కలిసి ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్, రెడ్డి శేఖర్, చిరంజీవి, శేఖర్, సాగర్, శిరీష్, శోభన, గురునాథ్, సాయి కూటమి నాయకులు నిర్మల్, శ్రీను నాయుడు, కరుణాకర్ నాయుడు, సిద్దలయ్య, డిల్లిరాయల్, మునిభూషనమ్మ, తదితరరులు పాల్గొన్నారు.

## రసూల్ కుటుంబానికి ఆర్థిక చేయూత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 14)
ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రసూల్ కుటుంబానికి వైఎస్సార్‌టీపీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి ఆర్థిక చేయూత అందించారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రసూల్ తండ్రి ఆరు నెలల క్రితం మృతి చెందారు . మరో నెల గడవకముందే రసూల్ కూడా మృతి చెందాడు. ప్రస్తుతం రసూల్ భార్య అనారోగ్యం తో ఉలవపాడులోని శ్రీశ్రీ వైద్యశాలలో ఆపరేషన్‌కు చేరింది. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జాలిరెడ్డి విషయం తెలుసుకుని రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు పోతురాజు, వైస్ ఎంపీపీ ఫజుల్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నవీన్, వార్డ్ సభ్యులు రసూల్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## కాదలూరు ఎంపీపీ స్కూల్ నందు

### వార్షిక మహోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెదేపా సీనియర్ నాయకులు వేలూరు చంద్రయ్య



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, మార్చి 14)
తిరుపతి జిల్లా తడ మండలం కాదలూరు ఎంపీపీ స్కూల్ నందు వార్షిక మహోత్సవం కాదులూరు ఎంపీపీ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిగే వార్షిక మహోత్సవంకు ముఖ్య అతిధులుగా కాదలూరు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య, తడ మండలం ఎంఈఓ మల్లికార్జునరావు,సర్పంచ్ పులి రామూర్తి, స్కూల్ చైర్మన్ వేలూరు పూజ, హెచ్ఎం ఇంద్ర నాగలక్ష్మి, పిల్లల తల్లి తండ్రుల పాల్గొన్నారు. మొదటిగా పిల్లలు ఆట పాటలతో, ఉల్లాసంగా డాన్స్ లు వేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వేలూరు చంద్రయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు కొండపిలో స్వచ్ఛభారత్

### పాల్గొననున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)
శనివారం ఉదయం 7.30 గంటలకు కొండపిలో జరిగే స్వచ్ఛఆంధ్ర – స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొంటారని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు యువత అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం

### చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 14)
కనిగిరి పట్టణంలోని కపిల లాడ్జి సెంటర్ నందు గల మురుగు కాలవలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు కాలువల్లో వేయడం వలన మురుగునీటికి అడ్డుపడి కాలవలో పారుతున్న నీరు రోడ్డుపైకి వచ్చి దుర్వాసన రావడంతో స్థానికులు స్థానిక చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు తెలియపరచగా వారు శుక్రవారం సందర్శించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తీసివేసి కాలువలను నీరు పారే విధంగా చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మురుగు కాలువలను మురుగు నీరు పారె విధంగా చూడాలనే గాని కాలువలను డస్ట్ బిన్ లాగా వాడకూడదని ప్రజలకు సూచించారు.ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరమని తెలుసుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రయత్నించాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధానికి మద్దతు ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.భవితరాలకు బంగారు భవిష్యత్తును అందించాలంటే ప్లాస్టిక్ నివారణకు ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం అయ్యి ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేసినప్పుడే బంగారు భవిష్యత్ అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాణిక్యారావు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,రత్తయ్య, నారాయణ, సుబ్బారావు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## బండ్లమెట్టలో హోలీ సంబరాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)
అరిష్టం పరాజయం పొంది హోలీక దహన సుముహూర్తాన్ని పొందిన రోజును హోలీ సంబరాలు ఉత్తరాది రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటామని మహారాష్ట్రకు చెందిన అశోక్ అన్నారు. నగరంలోని బండ్లమెట్ట ప్రాంతంలో హోలీ రంగుల సంబరాలను అత్యంత ఆనంద ఉత్సవాలతో జరుపుకుంటున్నారు. యువత కేరింతల కొడుతూ రంగురంగుల రంగోలిని చల్లుకుంటూ తమ యొక్క ఆనందాన్ని వెలిపించుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఎప్పటి నుంచో ఆనవాయితీగా ఈ పండగ వస్తుందని ప్రతి ఏటా హోలీని అత్యంత భక్తిశ్రద్ధలతో పాటుగా సంతోషాలతో నడుము జరుపుకుంటూ ముందుకు సాగుతుంటామని వారున్నారు.



















# కమనీయం ప్రసన్నుడి కల్యాణం

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం**
**కొండ బిట్రగుంటలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు**
**బిట్రగుంట ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14)

జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించగా, వేల సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. గోవింద నామస్మరణలతో కొండ బిట్రగుంట మారుమోగింది. తొలుత శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ లాంఛనాలతో స్వామి, అమ్మవార్లకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతరం అశేష భక్తజనంతో కలిసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలోని అద్భుతమైన ప్రతి ఘట్టాన్ని కూడా వేద పండితులు భక్తులకు సాక్షాత్కరింపచేయగా, మంత్రి భక్తిశ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవారిని మంత్రి,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ దేవాదాయ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దేవాదాయ శాఖ మంత్రిగా మూడోసారి దర్శించుకోవడం, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టం, పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, వారికి దేవాదాయ శాఖ తరపున బిట్రగుంట ఆలయ పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా అన్నివిధాల సహకారం అందిస్తామని చెప్పారు. 12.50 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారని, అన్ని పనులు కూడా టెండర్లు పూర్తయి మొదలవుతున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, ఈవో కార్యాలయం, విశ్రాంతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల తరువాత దక్షిణాదిన బిట్రగుంట క్షేత్రము అత్యంత ప్రసిద్ధి చెందినదని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం రెండు లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు కూడా ప్రభుత్వాల సహకారంతో బిట్రగుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి ఎన్నికైనప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి నిరంతరం ఆలోచన చేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి గారి సారథ్యంలో ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం భగవదనుగ్రహంగా భావిస్తున్నట్లు బీద రవిచంద్ర చెప్పారు. 2028 బ్రహ్మోత్సవాల నాటికి ఆలయంలో శాశ్వతంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన గురుతుల్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారితో కలిసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం, మొదటిసారిగా ఒక దేవా దాయ శాఖ మంత్రి బిట్రగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రూ. 1.85 కోట్లతో ఆలయానికి కాంపౌండ్ వాల్, 2.65 కోట్ల టిటిడి నిధులతో గాలిగోపురం నిర్మాణ పనులు త్వరలోనే మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం నిర్మాణాలు మొదలైన ఆలయ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున దాతలు ముందుకొస్తున్నారని, వారందరి సహాయ సహకారాలతో, దేవాదాయ శాఖ నిధులతో బిట్రగుంట ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయనున్నట్లు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఈవో అరవ రాధాకృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తాను పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని ధర్నా చేసిన వ్యక్తి జగన్

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

ఒంగోలు జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం అంబేద్కర్ విగ్రహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ తాను పెంచిన విద్యుత్ ఛార్చీలను తగ్గించాలని ధర్నా చేసి చరిత్ర కలిగిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. జగన్ గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, చట్టాల్ని దిక్కరిస్తూ పాలన సాగించారని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ.. గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి గురుకులాల్లో విద్యార్థుల పాఠ్యాంశాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రను చేర్చుతామన్నారు. వైసీపీ హయాంలో సంక్షేమ వసతి గృహాల్ని పట్టించుకున్న పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే.. సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు.

## పొగాకు కనిష్ట ధర రూ.270

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 14)

26వ వేలం కేంద్రానికి శుక్రవారం లింగంగుంట గ్రామం నుంచి మొత్తం బేళ్లు 124 తీసుకొని రాగా 113 బేళ్లు కొనుగోలు చేశారు. 7 బేళ్లు తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.280 పలకగా, గరిష్ట ధర రూ.270 పలికింది. సరాసరి ధర రూ.277.74 పలికింది.



## ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, కొనకనమిట్ల, మార్చి 14)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలోని మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసే కందుల, శనగల, మినుముల కేంద్రాలను ప్రారంభించారు. మొదటగా మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట గ్రామంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. చివరగా పొదిలి పట్టణంలోని వాసవి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవేటు వ్యాపారస్తులకు కందులు, మినుములు, శనగలు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే మార్ఫెడ్, నా ఫెడ్ ద్వారా మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరకు పప్పు ధాన్యాలను కొనుగోలు చేసి నాలుగు రోజుల్లో రైతులు ఎకౌంట్లో డబ్బులు జమ చేస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ, ఏడిఏ బాలాజీ నాయక్, మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ జడ్పీటిసి కాటూరి నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, సీనియర్ నాయకులు ఉలవ గోపి, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి దివ్వెల మురళీ, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాగంపల్లి వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం నాయకులు, రైతులు, ఆయా విభాగాలు అధికారులు పాల్గొన్నారు.













## ఒంగోలు పట్టణం పడమర వైపు రెండో బైపాస్ కావాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14)

ఒంగోలు పట్టణంకు పడమర వైపు రెండవ బైపాస్ కావాలని ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరినట్లు ఒంగోలు నేషనల్ హైవే పిడి విద్యా సాగర్, ఆర్ అండ్ బి ఈఈ గోపి నాయక్ తెలిపారు. అదేవిధంగా ఒంగోలు పట్టణం నుండి టి.నాయుడుపాలెం (వయా మైనంపాడు, యెండ్లూరు, కందులూరు గ్రామాల మీదుగా) వెల్లంపల్లి వరకు రెండవ బైపాస్ అవసరమని కోరారు. ఈ సందర్భంగా విజయవాడలోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని వారు రెండవ బైపాస్ గురించి, సింగరాయకొండ దగ్గరున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ గురించి చర్చించారు.

## మండలంలో ఘనంగా హోలీ పండగ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 14)

మండలంలోని ప్రతి గ్రామంలో చిన్నపిల్లలు పెద్దలు శుక్రవారం ఘనంగా హోలీ పండగ నిర్వహించుకున్నారు. మండల కేంద్రములో జరిగిన హోలీ కార్యక్రమంలో ముదివర్తి వేంకటా చలపతిరావు మాట్లాడుతూ హోలీ అనేది వసంత రుతువును స్వాగతించే పండుగ. శీతాకాలపు నీలిమంటలు తొలగిపోయే రోజు. చెడుపై మంచి గెలిచిన సందర్భంగా ప్రత్యేకంగా మనము ఈ పండుగను నిర్వహిం చుకుంటాము. హోలీకి ఒకరోజు ముందే హోలీకా దహన్ చేస్తారు. అంటే చెడును అగ్నిలో వేసి కాల్చేస్తారు. భారతదేశంలోని ఉత్తర భారతం లో హోలీకా దహన్ చాలా పెద్దగా నిర్వహించుకుంటారు. మన వైపు హోలీ పండుగను రంగుల చల్లుకోవడం ద్వారా నిర్వహి ంచుకుంటాం. ప్రకృతిలో ఆనందకరమైన మార్పు, ఇవన్నీ మనకు రంగుల కలయిక వలె ఉత్సాహాన్నివ్వాలనీ, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో మన సమాజం యొక్క సమర్థతను పెంచుకొనేందుకు అన్ని వర్గాల ప్రజలను కలిపి ఏకీకృతం చేసే పండుగే హోలీ పండుగ. కుల, వర్గ బేధ భావాలను బాల్యం నుంచే తొలగించేందుకు ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 14)

పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను ప్రజలందరూ నిషేధించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల హర్ష స్కూల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రజల ఉద్దేశించారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని, 100 మైగ్రేన్ ఉన్న ప్లాస్టిక్ భూమిలో కరగకపోవటంతో కాలుష్యం పెరుగుతుందని, త్రాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవడం, ఆవులు, అనేక జీవ ప్రాణులు మరణిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకం వచ్చే కాలుష్యంతో అనేక ప్రమాదాలు ఉన్నాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్లాస్టిక్ వాడకండి నియంత్రించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. వినుకొండ ప్రాంతంతో పాటు పల్నాడు జిల్లాలో వ్యాపారులందరూ ప్లాస్టిక్ విక్రయాలను వెంటనే నిలిపివేయాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నియంత్రణలో ప్రభుత్వం నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ కలిసి ప్లాస్టిక్ వాడకం నియంత్రించి

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# టిడిపి పాలనలో గిరిజన తండాల అభివృద్ధి
## హోలీ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 14) గత టిడిపి పాలనలోనే గిరిజన తండాల అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని సేవాలాల్ సంత్ మహారాజ్ గుడి వద్ద శుక్రవారం జరిగిన హోలీ వేడుకల్లో చీఫ్ విప్ జీవి పాల్గొన్నారు. సుగాలి సోదరులతో కలిసి హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ 2014-19 టిడిపి హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సి, ఎస్టీ, బీసీ కాలనీలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గిరిజన తండాల్లో ప్రతి వీధికి సిసి, రోడ్లు డ్రైనేజీ, వీధి లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బొల్లాపల్లి మండలంలో గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఆర్‌కు పైబడిన భూముల్లో ఎంతోమంది ఎస్సీ,ఎస్టీ,బీసీలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారికి భూమి హక్కు పట్టాలు లేవని, అర్హులైన వారందరినీ గుర్తించి ఆరు నెలల్లో పట్టాలు ఇప్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం సూర్యకాంతి పథకం ద్వారా సోలార్ విద్యుత్ సౌకర్యం తీసుకువచ్చి ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తును ఇవ్వనున్నట్లు తెలిపారు. జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయించి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రంగుల పండుగ హోలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని, కష్టాలన్నీ తొలగించాలని, ప్రజల జీవితం ఆనం దమయం కావాలని, ఈ హోలీ రంగులు ఇంటింటా వసంతంగా కురవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు నాగేశ్వరరావు, పివి సురేష్ బాబు, కూటమి నాయకులు, సుగాలి పెద్దలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర
## రూ.50 లక్షలతో విలేజ్ హెల్త్ పనులకు శంకుస్థాపన చేసిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 14) నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామంలో 50 లక్షల రూపాయల వ్యయంతో విలేజ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ల్యాబ్ బిల్డింగ్ పనుల శంకుస్థాపన చేశారు. సౌత్ మోపూర్ గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇప్పటికే అనేక గ్రామాలకు వైద్య సేవలు అందిస్తుంది. నాలుగు నెలల్లో ల్యాబ్ బిల్డింగ్ పనులన్నీ పూర్తి చేసి ల్యాబ్ ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహాయ,సహకారాలతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర సాగుతుందని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసలు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు రాపూరు శేఖర్, రవీంద్ర, అరేదుల మణి, మన్నవరం భాస్కర్, తుళ్లూరు రామయ్య, కండి అశోక్, పెంచలయ్య, అన్నం సుధాకర్ గౌడ్, పముజుల సతీష్, చీమల సుధాకర్, మన్నవరపు నరసయ్య, సుధాకర్, గుంజి రవి, ప్రభాకర్, సుధాకర్, పెంచలయ్య ఉంటా సురేష్, బండి వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, రాపూరు రామయ్య, కిష్టయ్య, బండ్ల గోపాలయ్య, తిప్పన కామాక్షయ్య, రాజేష్, సునీల్, మోరా శివ, రాపూరు రవికుమార్, వెంకట రమణయ్య, పెరతురు వెంకయ్య, శ్యామయ్య, వెలసరి మస్తాన్, శివయ్య, అన్నపూర్ణమ్మ, బండి సీనయ్య, శీను, బిజెపి నాయకులు పముజుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, మార్చి 14) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేటలో జనసేన జెండా ఎగరవేసి,బ్లెడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలియజేశారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాలలో దిగ్విజయంగా గెలిచి 100 స్ట్రైల్ రేట్ తో విజయం సాధించిందని, రాష్ట్రం అన్ని విధాలు అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీని మళ్ళీ అధికారంలోకి రావాలని తెలిపారు.పై కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఇంచార్జ్ ఆవుల రమణ, ఎస్ కే మా భాష, ఆవుల దాసు, నక్క హరిబాబు, శంకు సురేష్, వీర మహిళ పద్మజ, విజయ బిజెపి నాయకురాలు, సూర్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 14) రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకుని ఒంగోలు మండలంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అధికారులను ఆదేశించారు. నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం పి.మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సెక్రటరీలు కచ్చితంగా ప్రతిరోజు ఆ గ్రామంలో పరీక్షించి ఎలాంటి సమస్యలు ఉన్నాయని అధ్యయనం చేయాలని ఒక్కొక్కరితో మాట్లాడారు. ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించుకొని తాగునీటితో పాటు ఆ గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతి గ్రామంలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని నెలలో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. కొత్తపట్నం మండలం, ఒంగోలు మండలానికి చెందిన ఆర్ డబ్ల్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఒంగోలు నియోజకవర్గంలో ఉన్న తాగునీటి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు చెపట్టే విధంగా సమీక్ష చేస్తామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను అన్ని గ్రామాలలో పర్యవేక్షించుకొని పనులు చేయాలని ఎక్కడైనా అవసరం అయితే నిధుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి తీసుకు వస్తానని సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్, ఒంగోలు మండల తహసీల్దార్ ఎన్ వాసు, ఈఓఆర్డి బాల చెన్నయ్య, జెడ్పీటీసీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 14) రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం బిసి, కాపు, ఈబిసి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ, ఆధార కార్డు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి అర్హత కలిగి ఉంటారు. శిక్షణకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45 రోజులు -8 గంటలు, లేదా 60 రోజులు -6 గంటలు లేదా 90 రోజులు -4 గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకొనవలెను. ఎంపిక చేయబడిన లబ్ధిదారులలో 75 శాతం హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ , కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడుతుందన్నారు. ఆసక్తి కలిగిన ఉలవపాడు మండలంలోని మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా ఎంపీడీవో ఎన్. విజయ ఒక ప్రకటనలో తెలిపారు.

# 21న ఎమ్మెల్యే, మండలి సభ్యుల క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 14) ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల ముగింపు సందర్భంగా, ఈ నెల 21వ తేదీన ఎమ్మెల్యే, మండలి సభ్యుల ఉల్లాసానికి, ఆట పాటలకు విజయవాడ బరంపార్క్ వేదిక కానుంది. శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ విశేష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బరంపార్క్ పరిసరాల అభివృద్ధిపై సమీక్షించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్లిప్తమైన ఈ ప్రాంతాన్ని కొత్త సొబగులతో తీర్చిదిద్దేందుకు, పారిశుద్ధ్య పనులు, వ్యర్థాల తొలగింపు, సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవాడ నగర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుంది. ముఖ్యంగా బెరం పార్కులో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి ప్రణాళికలు అమలు చేసేందుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న హైటెన్షన్ టవర్‌ను మరో ప్రదేశానికి తరలించేందుకు విద్యుత్ శాఖ మంత్రితో ఫోన్లో మాట్లాడారు. త్వరలో విద్యుత్ శాఖ అధికారులు, ఏపీటీడీసీ ఇంజినీరింగ్ విభాగం, చీఫ్ ఇంజినీర్ సంయుక్తంగా ఈ మార్పుపై అధ్యయనం చేయనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీటీడీసీ చైర్మన్‌తో పాటు టూరిజం ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బరంపార్క్ అభివృద్ధికి మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రమోషన్‌కు సువర్ణావకాశంగా మారనుంది.





# నేడే కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 14) ఐఓసీఎల్ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయం నందు శనివారం సాయంత్రం 3 గంటల సమయంలో కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్, దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. కావున పొన్నలూరు మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ లక్ష్మీ మాధవరస్వామి, శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి
## దేవస్థాన ట్రస్టీ చైర్మన్ గా డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు
## ఎమ్మెల్యే, ఆలయ ఈఓ ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణస్వీకారం




(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 14) తురిమెళ్ళ శ్రీ లక్ష్మీ మాధవస్వామి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ట్రస్టీ చైర్మన్ గా డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు శుక్రవారం అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ఈఓ నాగమల్లేశ్వర రాజు ఆయన చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారన్న ఆకాంక్షతో బెల్లంకొండ శ్రీనివాసరావును చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. దైవభక్తి కల్గిన ఆయన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాద సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కటిక యోగానంద్, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి బెల్లంకొండ నాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





